


సోమవారం | 30 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 5

# భద్రాద్రి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

## –ముక్కోటి ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భద్రాచలం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

ఆదివాసి గిరిజనులు ఎక్కువ శాతం నివసిస్తున్న జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లి గిరిజనుల ఆచార వ్యవహారాలు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు భద్రాచలంకు వచ్చే భక్తులకు తెలియ జేసి వారి ద్వారా ప్రపంచ స్థాయిలో భద్రాచలం పేరు మారుమోగేలా కృషి చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...




- -నెలల తరబడి జీతాలు చెల్లించని వైనం
- -అగమ్యగోచరంగా మారిన జీవనం
- -ఆ కాంట్రాక్టు సంస్థకు అంత నిర్లక్ష్యమా?
- -పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యమే లేదట?
- -సమ్మె చేస్తున్న ఆ కాంట్రాక్ట్ కార్మికులు
- -వేతనాలు చెల్లించి ఆదుకోవాలని వేడుకోలు!

సాధారణంగా ఇంటికి పెద్ద దిక్కు ఏదో ఒక పని చేస్తే ఆ పని ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవడం సర్వసాధారణం. కానీ చేసిన పని దగ్గర ఏదో ఒక నెల.. రెండు నెలల జీతాలు చెల్లించకపోతేనే ఎంతో ఇబ్బందులు పడవలసి వస్తుంది. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని క్వాలిటీ విభాగం ఐటి వింగ్ లో పనిచేసే కొంతమంది కాంట్రాక్టు కార్మికులకు ఏకంగా ఆరు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి వెతలు వర్ణనాతీతం. దీంతో ఆ కుటుంబాల జీవనం అగమ్యగోచరంగా మారిందని స్పష్టమవుతుంది. ఇక ఆ కాంట్రాక్టు కార్మికులకు వేరే గత్యంతరం లేక సమ్మె చేస్తున్నట్లు సమాచారం.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

# నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

## నెహ్రూ కప్ కు ప్రభుత్వ గుర్తింపుకు కృషి చేస్తా
## తెల్లం వెంకట్రావు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 29వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతదేవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా భద్రాచలంలో నిర్వహిస్తున్న నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు పెద్ద రికార్డునే సృష్టించింది అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా నెహ్రూ క్రికెట్ పోటీలకు అధికారిక గుర్తింపునకు తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇన్నాళ్లపాటు భారత తొలి ప్రధాని పేరు మీదుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని,

మిగతా 2 లో...

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తోగ్గూడెం లో దుప్పట్లు పంపిణీ

## ఎల్లవేళల అందుబాటులో ఉంటాం....
## ఎస్సై కిన్నెర రాజశేఖర్



2 లో...




- వరుసగా రైతుల పశువులు మాయం
- అక్రమ సంపాదన కు అలవాటుపడ్డ కేటుగాళ్లు

**జూలూరుపాడు, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

జూలూరుపాడు మండల వ్యాప్తంగా కొందరు పశువుల వ్యాపారం చేస్తూ రైతులకు సంబంధించిన గేదెలు, ఆవులు, దూడలను సైతం ఎత్తుకు వెళ్లడం సంతలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు కేటుగాళ్లు. ఇటీవల కాలంలో మండల కేంద్రంలో పశువులనూ కొనుగోలు చేస్తామంటూ రైతుల వద్దకుఉ వచ్చి అమ్ముతారా అని అడగడం . వారు అడిగిన రెండు మూడు రోజుల్లో రైతుల పశువులు మాయం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండలంలో

మిగతా 2 లో...

## నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

నెహ్రూ కప్ నిర్వహకులను ఆయన ఎంతగానో ప్రశంసించారు. ముమ్ముందు కూడా ఈ పోటీలు నిర్వహించాలని తద్వారా ఈ ప్రాంత యువతి,యువకులు క్రికెట్ క్రీడలో రాణించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. టాయిలెట్స్, లైటింగ్, జిమ్, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తానే చర్యలు తీసుకుంటానన్నారు. ఐటిసి బిపిఎల్ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు నిర్వాహకులు అభినందనీయులన్నారు. మూడు దశాబ్దాలుగా ఈ టోర్నమెంట్ జరపటం ప్రశంసనీయమన్నారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు వల్లూరు పల్లి వంశీ మాట్లాడుతూ ఇటువంటి చక్కని టోర్నమెంట్ కు తమ సంస్థ అమూల్య సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. టిడిపి నాయకులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ దేశంలోనే భద్రాచలంలో జరిపే నెహ్రూ కప్ కు ఒక పెద్ద చరిత్ర ఉందని, ఈ టోర్నమెంటు భద్రాచలానికి శోభ తెచ్చింది అని అన్నారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ 1994 నుంచి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, దీని విజయవంతానికి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో పాటు, పట్టణంలో ఉన్నటువంటి క్రికెట్ అభిమానులు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మూడు దశాబ్దాలుగా టోర్నమెంట్ జరపటం తమకు ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్‌బాబు మాట్లాడుతూ నెహ్రూ కప్‌ను ఎంతో క్రమ శిక్షణగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బి హరిచంద్ర నాయక్, పట్టణ ప్రముఖులు చారుగుళ్ల శ్రీనివాస్, బాచినేని రామకృష్ణ, గోళ్ళ భూపతి రావు, బిల్లిపెల్లి రంగారెడ్డి, బి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్‌బాబు, ప్రముఖ కవయిత్రి చిట్టినేని లలిత, నెహ్రూకప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు , కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, విద్యాసాగర్, బాలమురళీకృష్ణ, న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఉదయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తోగ్గూడెం లో దుప్పట్లు పంపిణీ



**ములకలపల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన తోగ్గూడెంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్, ప్రొబేషనరీ ఎస్సై ఉమాల చేతుల మీదుగా గిరిజనులకు దుప్పట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు, బాలల హక్కులు, బాల్యవివాహాల వలన అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా స్టేషన్ ను సందర్శించ వచ్చు అని అన్నారు. ఎల్లవేళలా పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చలి తీవ్రత దృశ్య దాతల సహకారంతో గ్రామంలోని 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కారం సుదీర్, ఊకె కృష్ణ, కారం నాగేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వేతనాలకై వెతలు!

**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**

సాధారణంగా ఇంటికి పెద్ద దిక్కు ఏదో ఒక పని చేస్తే ఆ పని ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవడం సర్వసాధారణం. కానీ చేసిన పని దగ్గర ఏదో ఒక నెల.. రెండు నెలల జీతాలు చెల్లించకపోతేనే ఎంతో ఇబ్బందులు పడవలసి వస్తుంది. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని క్వాలిటీ విభాగం ఐటి వింగ్ లో పనిచేసే కొంత మంది కాంట్రాక్టు కార్మికులకు ఏకంగా ఆరు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి వేతలు వర్ణనాతీతం. దీంతో ఆ కుటుంబాల జీవనం అగమ్యగోచరంగా మారిందని స్పష్టమవుతుంది. ఇక ఆ కాంట్రాక్టు కార్మికులకు వేరే గత్యంతరం లేక సమ్మె చేస్తున్నట్లు సమాచారం. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో క్వాలిటీ విభాగం ఐటి వింగ్ ద్వారా వాహనాలకు టోల్ గేట్స్ వద్ద జిపిఎస్ / జిపిఆర్ఎస్ సిస్టమ్ కోసం కొంత మంది కాంట్రాక్టు సిబ్బందిని హైదరాబాదుకు చెందిన నీడ్స్ అఫ్ టెక్నాలజీ అనే సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. సదరు కాంట్రాక్టు సంస్థ కార్మికుల కోసం సింగరేణి సంస్థ ప్రతినెల బిల్లులు చెల్లించినప్పటికి అవి కాంట్రాక్టు కార్మికులకు మాత్రం సుమారుగా 6 నెలల నుంచి అందడం లేదని సమాచారం. అంతేకాకుండా అసలు ఆ కాంట్రాక్టు సంస్థ సదరు కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికి అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో తమ కుటుంబాల జీవనం ఎలా కొనసాగించాలో అర్థం కాని పరిస్థితిలో ఉందని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కాలయాపన జరుగుతుందే తప్ప తమ సమస్య పరిష్కారం కావడం లేదని పేర్కొంటున్నారు. ఇక తమ వేతనాలు రావాలనే ఆలోచనతో సమ్మెకు పూనుకున్నట్లు తెలుస్తుంది. ఆ కాంట్రాక్టు సంస్థ కార్మికులకు రూ. 13500 చెల్లించడం జరుగుతుందని, అవి కూడా నెలల తరబడి ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం చొరవ చూపి ఆ నీడ్స్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ నుండి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇప్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఇల్లందు ఏరియా డిజియం (పర్సనల్ ) జీవి. మోహన్‌రావును వివరణ కోరగా క్వాలిటీ విభాగంలోని ఐటి వింగ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు సంస్థ సక్రమంగా పనిచేయడం లేదని, దానిని బ్లాక్ లిస్టులో పెట్టాలని కార్పొరేట్ అధికారులకు లెటర్లు పంపడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించడం లేదని తమ దృష్టికి వచ్చిందని, గతంలో ఇదే మాదిరిగా జీతాలు చెల్లించని పక్షంలో ఆ కాంట్రాక్టు సంస్థపై ఒత్తిడి తీసుకొచ్చి 6 నెలల వేతనాలు ఇప్పించడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రతినెల 7వ తేదీన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికి సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. నీడ్స్ అఫ్ టెక్నాలజీ కాంట్రాక్ట్ సంస్థ సింగరేణి సంస్థకు 3 నెలలుగా బిల్స్ ఇవ్వడం లేదని, ఈ విషయంపై కార్పొరేట్ జియం (పర్సనల్) ను కలిసి సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ నుంచి అనుమతులు రాగానే జీతాలను చెల్లించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 2024 నవంబర్ నెలతో నీడ్స్ అఫ్ టెక్నాలజీకి కాంట్రాక్టు రద్దు అయిందని, కార్పొరేట్ అధికారులు మరో 3 నెలలు కాంట్రాక్టును పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.

## భద్రాద్రి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం






(మొదటి పేజీ తరువాయి...)

జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాల పక్కన టూరిజం స్పాట్ గా నిర్మిస్తున్న రివర్ సైడ్ క్యాంపెనింగ్, గిరిజన కల్చర్ స్టాల్స్ ఏర్పాట్ల నిర్మాణం పనులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వ తో కలిసి ఆయన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 09, 10 తేదీలలో జరిగే సీతారామచంద్ర స్వామి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ జిల్లా యొక్క సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటక దర్శనీయ స్థలాలు తెలిసే విధంగా ముఖ్యంగా గోదావరి కరకట్ట ప్రదేశాలలో రివర్ ఫెస్టివల్ తరహాలో భక్తులకు కనువిందు కలిగేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వచ్చిన భక్తులు వసతి కొరకు అన్ని సౌకర్యాలతో ట్రైబల్ కు సంబంధించిన పాతకాలపు నివాసాలు ఏర్పాటు చేసి వారికి సంబంధించిన సాంప్రదాయమైన వివిధ రకాల నృత్యాలతో పాటు ఆదివాసి సాంప్రదాయక వంటకాలు, వెదురు క్రాఫ్ట్స్ ఖాడాఖండాలు టూరిస్టులకు అందుబాటు లో ఉండేలా వివిధ రకాల స్టాల్స్ ఏ ర్పాటు చేయడంతో పాటు సాయంత్రం పూట గిరిజన కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని, టూరిస్టులు సరదాగా సేదతీరి ఫోటోలు దిగడానికి సెల్ఫీ పాయింట్ రివర్ క్యాంపైనింగ్ దగ్గర ఏర్పాటు చేయాలని, నాయక్ పోడు, కోయ తెగ, వడ్డరి, కుమ్మరి, మేదరి మరియు క్రాఫ్స్ వస్తువులతో పాటు గిరిజన వంటకాలు, తేనె మరియు తాటి బెల్లం, రాగి జావా, జొన్న జావా వివిధ రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహారపదార్థాలు గిరిజనులు అమ్ముకొని ఉపాధి పొందడానికి 40 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాల్స్ లో ప్లాస్టిక్ వినియోగం లేకుండా ప్రతీది పేపర్ బ్యాగులు పేపర్ కప్పులు పేపర్ ప్యాకింగ్ ను మాత్రమే వాడాలని, వచ్చే నెల 8వ తారీఖు నుండి ఈ యొక్క ప్రక్రియ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రివర్ ఫెస్టివల్ కార్యక్రమం వచ్చే సంవత్సరం మార్చి వరకు కొనసాగిస్తామని, మరల నవంబర్ నుండి ప్రారంభించి ఆరు నెలలపాటు జరిగేలా ప్రణాళికల రూపొందిస్తామని అన్నారు. బొజ్జుగుప్ప గ్రామంలోని పర్యాటక కేంద్రానికి పర్యాటకులు వెళ్లే విధంగా వచ్చేనెల 5వ తేదీ నుండి కరపత్రాలు మరియు బుక్‌లెట్స్ పంపిణీ చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఇరిగేషన్, ఐటీడీఏ అధికారులు సమన్వయంతో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ అహ్మద్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకె పి ఏపిఎం జగదీష్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీలైతే సంతకు లేకపోతే కోతకు ?

(మొదటి పేజీ తరువాయి...)



పశువుల వ్యాపారం అంటూ పశువుల అక్రమతరలింపుకు అలవాటుపడ్డ కొందరు మాంసం విక్రయాలు సైతం జరుపు తున్నారు. వీలైతే వాహనాలు ఎక్కించుకొని సంతలకు తరలించి సొమ్ము చేసుకుంటారు కుదరకపోతే వాటిని కొయించి మాంసం వ్యాపారం చేయిస్తూ అక్రమ సంపాదకు అలవాటు పడ్డారు. ఇటీవల కాలంలో ఆవు దూడలు, గిత్త దూడలు ,కనిపించకుండా పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండలంలో పశువుల మాంసం విక్రయిస్తున్న వ్యాపారులపై నిఘా పెట్టాలని అదేవిధంగా పశువులు కొనుగోలు చేస్తున్న వారిపై కూడా నిఘా పెట్టాలని కోరుతున్నారు. మాంసం విక్రయాల ముసుగులు వాటిని ఎక్కడి నుంచి తెచ్చి మాంసం విక్రయాలు జరుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల మండల కేంద్రంలో ఓ రైతుకు చెందిన పాడి గేదెను సైతం రాత్రి సమయంలో ట్రాలీలో ఎక్కించుకొని ఓ సంతలో అమ్మినట్టు గుర్తించిన రైతు ఆ వ్యక్తులను నిలదీయగా తప్పు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. దొరికితే దొంగ లేకపోతే దొరలా అన్న చందంగా మారింది వాళ్ళ దందా. మండల కేంద్రంలో ఓ ముఠాగా ఏర్పడి గుట్టుగా పశువులను ఎత్తుకుపోతున్నారంటే వారి ధైర్యాన్ని మెచ్చుకోవచ్చని రైతులు అంటున్నారు. వారికి ఎలాంటి భయం లేకుండా ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని రైతులు వాపోతున్నారు . పాడి గేదెలు, ఎద్దులు దూడలు అనే తారతమ్యం లేకుండా అక్రమ సంపాదన ధ్యేయంగా పశువులను ఎత్తుకు వెళ్లడం, కోసి విక్రయాలు జరగడం లాంటి వాటిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వెంకన్నపాలెం చెందిన ఇద్దరి రైతుల పశువులు సైతం 15 రోజుల నుంచి కనిపించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా పశువుల దొంగలకు చెక్ పెడతారని ఆశిద్దాం.....

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి )**




ఆదివారం ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనందు భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్షనర్ల యొక్క జీవోలు తదితర అన్ని విషయాలు ఈ డైరీయందు పొందుపరిచి ఉన్నాయని, ఈ డైరీలో అనేక విషయాలు పొందుపరచడం వల్ల ప్రతి పెన్షనర్ కి ఉపయోగపడుతుందని తప్పనిసరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. అలాగే పెన్షనర్ల సమస్యలపరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ ,డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహన రావు, ఐలయ్య, ఐ వి సత్యనారాయణ, బి రాజు, అక్కయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, వెంకటరెడ్డి, నవాబు, తదితరులు పాల్గొన్నారు.

## వంశీని అభినందించిన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి )**

అంతర్జాతీయస్థాయిపవర్ లిఫ్టర్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోగాల శ్రీనివాసరెడ్డి,కార్యదర్శి జీవి రామిరెడ్డి, అభినందించారు. డిసెంబర్ 16 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పోటీ చేసిన మోడెం వంశీ 66 కేజీల విభాగంలో, బంగారు పతకాలు తో పాటుగా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా సొంతం చేసుకున్నారు .స్క్వాట్స్ విభాగంలో 315 కేజీలు, బెంచ్ ప్రెస్ విభాగంలో 150 కేజీలు, డెడ్ లిఫ్ట్ విభాగంలో 252.5 కేజీలు బరువెత్తి, మూడు బంగారు పతకాలు తో పాటుగా మొత్తంగా 717.5 కేజీల బరువును మోసి స్ట్రాంగ్ మెన్ టైటిల్ సొంతం చేసుకోవడంతో పాటుగా ఓవరాల్ గోల్డ్ మెడల్ కూడా సాధించాడు .గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీ, గతంలో కూడా మాల్టలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు, సౌత్ ఆఫ్రికా లో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.వి.రామిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీని భద్రాచలం, అంబేద్కర్ సెంటర్ లోని సిటీ స్టైల్ జిమ్ నందు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాచలం డాక్టర్లు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ,డాక్టర్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేదంతోనే ఆరోగ్య సమస్యలకు చెక్



**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**

మారుతున్న జీవనశైలి, కల్తీ వస్తువుల వినియోగం వలన అన్నివర్గాల ప్రజలు అనేక అనారోగ్యసమస్యల బారినపడుతున్నారని, వాటికి ఆయుర్వేద ఉత్పత్తుల ద్వారానే చెక్ పడుతుందని ఐయంసి ప్రతినిధులు చల్లోజి శ్రీనివాస్, కటకం నరేష్ లు తెలిపారు. ఆదివారం స్థానిక జెకె కాలనీలోని సింగరేణి హై స్కూల్ బ్లాక్ డైమండ్ స్టేడియం గ్రౌండ్, 24 ఏరియాలోని సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియం, మండలంలోని కొమరారం గ్రామంలో ఆయుర్వేదంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి అవసరాల కోసం మార్కెట్ లో ప్రజలు కొనుగోలు చేస్తున్న వస్తువుల వినియోగం వలన తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మనం తింటున్న ప్రతిదీ కూడా కల్తీ వస్తువులు కావడంతో పాటు కెమికల్స్ కలిగిన వాటిని వాడుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలిపారు. టూత్ పేస్ట్ దగ్గర నుండి మనం వాడుతున్న సబ్బులు, అగర్ బత్తి, షాంపూలు, ఉప్పు, చక్కెర, బియ్యం, కూరగాయలు అన్ని కూడా కల్తీమయం కావడం నిత్యం మనం చూస్తున్నదేనని, అయినా ఎవరు కూడా ఆరోగ్యంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. సంపాదించిందంతా వేలాది రూపాయలు ఆస్పత్రులకే ఖర్చు చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షుగర్, బిపి, థైరాయిడ్, పైల్స్, సోరియాసిస్, గ్యాస్ ట్రబుల్, గుండె, లివర్, కిడ్నీ, మోకాళ్ళ నొప్పులు తదితర జబ్బులతో నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటన్నిటికీ పరిష్కార మార్గంగా 100 శాతం ఆయుర్వేదంతో చికిత్సలకు చిరునామాగా ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ (ఐయంసి) కంపెనీ ఉందని తెలిపారు. ఈ కంపెనీలో దాదాపు 150 రకాల జబ్బులకు శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఇంట్లో వాడుతున్న నిత్యవసర సరుకులు అందుబాటులో ఉన్నాయని, దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు, పశువులు, పిల్లలకు అవసరమైన మందులు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఇంట్లో వాడుతున్న కల్తీ వస్తువుల వలన కలుగుతున్న అనర్థాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంసీ ప్రతినిధులు నాగరాజు, జయంతు, మధు, రాజేష్, రవి, డానియల్, రాజశేఖర్, ప్రసాద్, బత్తుల రాధాకృష్ణ, మాటేటి మధు, చాంద్ పాషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెటచెర్వు నివాసి నాగభూషణం దశదిన కర్మల్లో పాల్గొన్న -కొత్వాల

**పాల్వంచ,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ):**

పెటచెర్వు నివాసి ఎల్లంకి నాగభూషణం ఇటీవల మరణించారు,ఆదివారం పెటచెర్వు లోని ఆయన స్వగృహంలో దశదిన కర్మల సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సంతాపం తెలిపారు,ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,మాలోత్ కోటి నాయక్,ఊకే భద్రయ్య, బోర్ వెల్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధుడు పీర్ సాహెబ్ కు నివాళి

**పాల్వంచ,డిసెంబర్29 (ప్రజాజ్యోతి ):**

పాత పాల్వంచకు చెందిన శతాధిక వృద్ధులు షేక్ పీర్ సాహెబ్ (101) మరణించారు,ఆదివారం పాత పాల్వంచ బొడ్రాయి బజార్ లోని ఆయన స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళుర్పించారు,ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈకార్యక్రమంలో షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్, షేక్ యాకుబ్ అలీ, షేక్ ఖాసీం, షేక్ నాగుల్ మీరా, షేక్ ముజాహిద్, పుప్పాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సన్మానం



**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సెక్యూరిటీ డిపార్టుమెంట్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న బి. రాందాస్, కె. సుందర్, జి.వెంకటేశ్వర్లు సెక్యూరిటీ గార్డ్స్ ను ఆదివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ బి. రాందాస్, కె. సుందర్, జి.వెంకటేశ్వర్లు లు సింగరేణి సంస్థలో సెక్యూరిటీ డిపార్టుమెంట్ లో పని చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారన్నారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఆఫీస్ సూపరిండెంట్ రామకృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, యండి. అన్వర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన: తాతా మధు



**జూలూరుపాడు, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు తల్లి లక్ష్మి మరణించిన సంగతి తెలుసుకొని ఎమ్మెల్సీ తాత మధు ఆదివారం జూలూరుపాడు మండల పరిధిలోని మాచినపేట తండాలోని గిరిబాబు ఇంటికి వెళ్లి లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిబాబు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తాత మధు వెంట సత్యనారాయణ, కృష్ణమూర్తి, హేమల,జవహర్లాల్ తదితరులు ఉన్నారు

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి దిష్టిబొమ్మ దహనం

**దమ్మపేట, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి );**



మండల పరిధిలోని నాచారం గ్రామంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టబొమ్మను అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. ఈ క్రమంలో ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకులు, భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన బడుగుల ఆరాధ్య దైవం బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పై దేశద్రోహం,రాజ్యాంగ ధిక్కరణ కేసు నమోదు చేయాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు అధికార మదంతో అవాకులు చవాకులు పేలండం వారి దిగజరుడు తనానికి నిదర్శనమని,రాజకీయ ప్రయోజనం కోసం స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం బిజెపి నాయకులకు పరిపాటిగా మారిందని అఖిలపక్ష నేతలు విమర్శించారు. ఇటువంటి నాయకుల నోటికి కళ్ళెం వెయ్యాలంటే అమిత్ షా వంటి నేతల తీరును ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి,వారిని రాజ్యాంగ బద్ధమైన పదవుల నుంచి తొలగించాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు యండ్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, మోరంపూడి సూర్యనారాయణ, ముదుద్దల్ల రాంబాబు, ఈదల నాగేంద్రబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపకుంట్ల వెంకమ్మ, ఎల్లిన మురళి,యర్రగొర్ల రాధాకృష్ణ, సోసైటీ డైరెక్టర్ ఆంగోతు చెన్నకేశవులు, గుంజి వెంకటేశ్వరరావు, రాజులపాటి బాబు తధితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బి టైప్ క్వార్టర్స్ కు కౌన్సిలింగ్



**ఇల్లందు, డి సెంబర్ 29, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం ఎస్ఓటూ జియం కార్యాలయంలో ఏరియా సింగరేణి ఉద్యోగులకు బి టైప్ క్వార్టర్స్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ బి టైప్ క్వార్టర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయబడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బీసీ ఐక్యవేదిక



**భద్రాచలం టౌన్, డి సెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం బీసీ ఐక్యవేదిక కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనతో పలు విషయాలు చర్చించారు. భద్రాచలం నియోజకవర్గం లో నెలకొని ఉన్న సమస్యల గురించి ఎమ్మెల్సీ తో మాట్లాడారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్సీ మల్లన్న ఎల్లవేళలా మీతో ఉంటానని భద్రాచలం బిసి ఐక్యవేదిక వారికి హామీ ఇచ్చారు. బీసీలందరూ తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేస్తే సాధించలేనిది ఏదీ లేదంటూ తెలిపారు. ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు, బీసీసంఘం కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, కోకన్వీనర్ కడియం రామాచారి, మేకల మల్లు యాదవ్, కొప్పనాతి శాంతారావు, అనుకోజు నరసింహ చారి, తాళ్ల రవికుమార్, బండారు నాగేశ్వరావు, గండేపల్లి హనుమంతరావు, శ్రీధర సురేష్ కుమార్, చల్లంగి దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

## యోగ తో మానసిక ఒత్తిడి దూరం

**చంద్రుగొండ, డి సెంబర్ 29( ప్రజా జ్యోతి ):** యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని యోగ మహోత్సవం లో కోఆర్డినేటర్ రమాదేవి తెలిపారు. గత మూడు రోజులుగా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కొత్తగూడెం హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగ ధ్యానోత్సవం ఆదివారం తో ముగిసింది. ఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు స్థానికులు ఆసక్తి చూపారు. యోగ చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఇన్స్టిట్యూట్ కో – ఆర్డినేటర్, శిక్షకులు, వాలంటీర్లు, గుద్దేటి వనిత, రమాదేవి, పద్మ సుజాత, శ్రీనివాస్, సుధాకర్ రాణి, గుద్దేటి రమణ లకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని యోగ కార్యక్రమాలు చేయాలనీ కోరారు.



# అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది





**పాల్వంచ, డి సెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** అత్యంత నియమ నిష్టలతో 41 రోజులు చేపట్టే అయ్యప్పస్వామి దీక్ష ఎంతో కఠినమైనదనీ, పవిత్రమైనదనీ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, ఆదివా రం పాల్వంచ అయ్యప్పస్వామి దే వాలయం వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్ ల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు, కొత్వాల మాట్లాడు తూ తెల్లవారుఝామున సూర్యోదయానికి ముందే లేచి, చన్నీటి స్నానమాచరించడంతో రోజంతా ఆహ్లాదంగా ఉంటుందన్నారు, ఒక్క పుట భోజనంతో ఆరోగ్యం బాగా ఉంటుంద న్నారు, అయ్యప్పస్వామి దీక్షతో సంపూ ర్ణ ఆరోగ్యవంతులవుతారని కొత్వాల అన్నారు, పాల్వంచ మార్కెట్ లో మహాపడిపూజలో పాల్గొన్న కొత్వాల దంపతులు శనివారం రాత్రి పాల్వంచ శాస్త్రి రోడ్ లోని వ్యాపారస్తులు గూడెపు లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు, దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రేత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గురుస్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ బరిపటి వాసుదేవరావు, ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, అక్కపాక శంకర్ మని, రాజలింగం, చారి, చారి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, అశోక్, పాల్గొన్నారు.

## లాకావతులక్ష్మి కి ఘన నివాళులు

### కుటుంబసభ్యులనుపరామర్శించిన MLA రాందాస్ నాయక్

**జూలూరుపాడు, డి సెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు, తల్లి గారైన లకావత్ లక్ష్మీ మరణించడంతో ఈరోజు జూలూరుపాడు మండలంలోని మాచినేనిపేటతండా గ్రామంలో లాకావత్ లక్ష్మీ గారి చిత్రపటానికి నివాళులర్పించి లకావత్ గిరిబాబు ని వారి కుటుంబసభ్యులను పరామర్శించిన వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్, రమేష్, గ్రామస్తులు పెద్దలు, తదితరుల పాల్గొన్నారు.





## టిఎన్టియుసి, మిత్రపక్షాలకి మద్దతు తెలిపిన కార్మికులు



**బూర్గంపహాడ్ డి సెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** గత సంవత్సరం బదిలీ కార్మికులుగా పనిచేసి శాశ్వత కార్మికులుగా మారిన 36 మంది కార్మికులు ఆదివారం ఏకగ్రీవంగా టిఎన్టియుసి, మిత్రపక్షాల తమ మద్దతు తెలిపారు. గతంలో ఐటిసి కార్మిక యూనియన్ ఎన్నికల ముందు టిఎన్టియుసి, మిత్రపక్షాలు ఇచ్చిన హామీ మేరకు 13వ వేతన ఒప్పందంలో వేకెన్సీతో సంబంధం లేకుండా యాజమాన్యంతో మాట్లాడి రిక్రూట్మెంట్ సృష్టించి 11వ వేతన ఒప్పంద సమయంలో టిఎన్టియుసి చేసిన హామీ ప్రకారం వారి వేతనాలు ప్రొటెక్ట్ చేసి సరైన వేతనాలతో అందరినీ పర్మినెంట్ చేసిన టిఎన్టియుసి, మిత్రపక్షాల అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ వెంట నడుస్తామని తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, ప్రధాన కార్యదర్శి గాదే రామకోటిరెడ్డి, మిత్రపక్షాల నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయాలకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలి



**టేకులపల్లి, డి సెంబర్ 29, ప్రజాజ్యోతి:** ఆనాథ శరణాలయాలకు ప్రతి ఒక్కరు వారి వంతుగా సహాయం చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం సురేందర్, ఉమ దంపతుల కుమారుడు కోరం రాహుల్ పుట్టిన రోజు సందర్భంగా హేమచంద్రపురం సమీపాన ఉన్న అమ్మ అనాథ ఆశ్రమంలోని పిల్లలు, వృద్ధుల మధ్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించి, రెండు క్వింటాల రైస్ అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ ఆశ్రమంలో పుట్టిన రోజు జరుపుకోవడం, వారికి సహాయం చేయడం అభినందనీయం అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అనాథ ఆశ్రమాలకు తమ వంతు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, పోశాలు, వీరభద్రం, మధురెడ్డి, బండ్ల శ్రీనివాస్, రజనీ, బొడ్డు అశోక్, కోరం బోస్, రాజు, నాని, సర్దార్, రవి, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

# కోడిపందాల స్థావరాలపై దాడులు



బూర్గంపహాడ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ): గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం సాయంత్రం మెరుపు దాడులు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బూర్గంపాడు పోలీసు స్టేషన్ పరిధి లోని కృష్ణ సాగర్ గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు వారి బృందంతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఏడుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డ వారి నుంచి ఆరు ద్విచక్ర వాహనాలు, ఐదు కోడిపుంజులు, 17వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం బూర్గంపాడు పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బూర్గంపాడు ఎస్సై రాజేష్ తెలిపారు.

# ఇమంది కుటుంబాన్ని పరామర్శించిన యుడబ్ల్యుజేఐజే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ

లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి ): ఇటీవల మరణించిన ఇమంది కళ్యాణ్ కృష్ణ కుటుంబ సభ్యులను టియు డబ్ల్యుజే ఐజేయు రాష్ట్రప్రధానకార్యదర్శి రామ్ నారాయణ పరామర్శించారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ కు కళ్యాణ్ కృష్ణ సోదరుడు. 26వ తేదీ ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదు వారాసిగూడలో కళ్యాణ్ కృష్ణ మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనకు తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కళ్యాణ్ కృష్ణ సోదరులు ఉదయ్ కుమార్ , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా యూనియన్ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జునుమాల రమేష్, బివి రమణారెడ్డి, ముబగాపు ఆనంద్, సత్యనారాయణ, శ్రీనివాస



రావు, ఏర్పుల సుధాకర్, జానీ, కోలా కుమార్,మొగిలిపాక మురళికృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెంటివ్ సీడ్స్ ఐఎస్పి-142 కంపెనీ మిర్చి వంగడంపై రైతులకు అవగాహన సదస్సు



టేకులపల్లి, డిసెంబర్ 29,ప్రజాజ్యోతి : మండలంలోని 9వ మైల్ తండాలో మిర్చి ఇన్వెంటివ్ సీడ్స్ ఐఎస్పి– 142 కంపెనీ మిర్చి వంగడం పై ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ లాల్చంద్ హాజరై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మిర్చి సాగుపై ఆసక్తి చూపుతున్నారు .వరి, శనగ తదితర పంటలు సాగు చేసినా లాభాలు రాకపోతుండటంతో ఎక్కువ మంది మిర్చి వైపు మొగ్గుతున్నారు. అయితే ఇన్వెంటివ్ సీడ్స్ ఐఎస్పి– 142 కంపెనీ వారి రకమును రైతులు సాగు చేయడం వలన అతి తక్కువ ఖర్చుతో,అధిక లాభాలను పొందవచ్చని వారు తెలిపారు. మార్కెట్లోకి వచ్చేటటువంటి అనేక రకముల సీడ్స్లను రైతులు సాగు చేయడం వలన నష్టపోతున్నారని తెలిపారు. అలా రైతులు నష్టపోకుండా ఇన్వెంటివ్ సీడ్స్ ఐఎస్పి– 142 కంపెనీ వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ లోహిత శ్రీ ఫెర్టిలైజర్స్, సీడ్స్, డీలర్స్, కంపెనీ సేల్స్ మెన్, సదానందం, డిస్ట్రిబ్యూటర్ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య నిత్య కల్యాణం

భద్రాచలం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చ న ఆర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు ఆర్చకులు ఆలయతలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన జరిగింపు సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తకర్తలతో డిపారు అవతర స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి కాసోదంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.



# కోడిపందాల స్థావరం పై పోలీసుల దాడి

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఎస్సై కిన్నెర రాజ శేఖర్

ములకలపల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి: కోడిపందాల స్థావరం పై ఆదివారం ములకలపల్లి పోలీసులు దాడి చేసి కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని నల్లముడి గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి కోడిపందాలు ఆడుతున్న ఆరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారివద్ద నుంచి, నాలుగు కోడిపుంజులు, రెండు సెల్ ఫోన్ లు, రెండు వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఎవరైనా కోడిపందాలు, జూదం, వంటి అసాంఘీ క కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

